రేవుపోలవరంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో రేవు పోలవరం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో పలువురు యువకులు రక్తం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ పల్లేటి దాసు, జగదీష్ బత్తిన, చోడిపల్లి లోవరాజు, కంబాల రాజు, ఎరివల్లి జగదీష్ కారే అమ్మోరియ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు

సరైన ధ్రువపత్రాలు లేకుండా విద్యుత్ మీటర్లు మంజూరు
ఫారం-3 దరఖాస్తులో భారీ అవినీతి

విశాలాంధ్ర - బుచ్చియ్యపేట: మండలంలోని ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, రాజాం సర్పంచ్ మరిసానాని ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాజాం గ్రామంలో అక్రమ కట్టడాలకు పంచాయతీ అనుమతి లేకుండా విద్యుత్ అధికారులు కరెంట్ మీటర్లు ఇస్తున్నారని అన్నారు. స్థానిక వై జంక్షన్లో వాణిజ్య కట్టడాలకు కూడా పంచాయతీ ఎన్‌ఓసి, ఇంటి పన్ను రసీదులు లేకుండానే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసేస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రాజాం పంచాయితీలో ఇటీవల కొత్తగా మంజూరు చేసిన విద్యుత్ కనెక్షన్లపై విచారణ చేయాలన్నారు. స్థానిక విద్యుత్ సిబ్బంది సహకారంతో వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో విద్యుత్ చౌర్యం జరుగుతుందన్నారు. వివాహాల సమయంలో సంబంధిత వ్యక్తుల నుండి వసూళ్లు చేస్తున్నారన్నారు. స్థానిక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాజాం గ్రామానికి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వేసవిలో వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా మళ్ళాం, ఆర్.బీమవరం, ఆర్.శివరాంపురం ఫీడర్లకు కలపడంతో తమ గ్రామానికి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్ప డుతుందన్నారు. అదేవిధంగా ఫారం-3 దరఖాస్తులలో భారీ అవినీతి జరుగుతుందన్నారు. రాజాం విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది మామూళ్ల మత్తులో మునిగి ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని సర్పంచ్ ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిపై

చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ విషయంపై వడ్డాది సబ్ స్టేషన్ ఏఈ రాజుని వివరణ అడగగా గ్రామ పంచాయతీ నుండి ఎన్వోసీ, పన్ను రసీదు లేకుండా కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయకూడదు అన్నారు. దీనిపై విచారణ చేసి నిబంధనలకు విరుద్ధంగా కనెక్షన్లు మంజూరు చేస్తే వాటిని రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఏఈ స్పష్టం చేశారు.

నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల స్థాయి అధికారులతో గ్రామ, వార్డు సచివాలయాల సర్వే, సంపదతయారీ కేంద్రాలు, డుమా, హౌసింగు, సూర్యఘర్, పంచాయతీ రాజ్ పనులు తదితర అంశాలపై వీడియా కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను కలెక్టరు ఆదేశించారు. క్లోరినేషను చేసిన నీటిని మాత్రమే సరఫరా చేయాలని, క్లోరినేషను సక్రమంగా చేయాలని తెలిపారు. బోర్లు మరమ్మత్తులను వెంటనే చేయుటకు అవసరమైన విడిబాగాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యం మేరకు పూర్తిచేయాలని తెలిపారు. గ్రామవార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వర్క్ ఫ్రం హెూమ్, మన మిత్ర సేవలు, చిన్నపిల్లలకు ఆధార్ నమోదు, ఈకెవైసీ వంటి సర్వేలను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించి గ్రామాలలో ఆసెస్మెంటు ఆధార్ అనుసంధానం, పన్నులు వసూలు రెండురోజులలో పూర్తిచేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్యం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పంచాయతీలలో సంపద తయారీ కేంద్రాలను అన్నింటిని వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఉత్పత్తి చేసిన

ఎరువులను విక్రయించిన వివరాలను సంబంధిత రిజిస్టరులలో నమోదు చేయాలని, సంపద తయారీ కేంద్రం పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటాలని, చుట్టూ ప్రహరీ లేదా ఫెన్సింగు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లాలో మంజూరైన 13687 ఇంటి నిర్మాణాలకుగాను ఇప్పటి వరకు 7482 పూర్తిచేయడం జరిగిందని మిలిగిన నిర్మాణాలను స్టేజివారీ పురోగతితో పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ. కె.రాజుకుమార్, జిల్లా పంచాయతీ అదికారి ఆర్.శిరీషారాణి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, పంచాయతీరాజ్ ఇఇ కె.వి.నాయుడు, గ్రామీణ నీటి సరఫరా జిల్లా ఇంజనీరింగు అధికారి ఎస్.ఎ.ఎస్. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలో అన్న క్యాంటీన్ నిర్మాణం కోసం అధికారులు, నాయకులు స్థల పరిశీలన చేశారు. గతంలో బస్టాండ్ సమీపంలో అన్న క్యాంటీన్ నిర్మాణం ప్రారంభించారు. అప్పట్లో క్యాంటీన్ నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత

పాయకరావుపేటలో కూడా అన్న క్యాంటీన్ నిర్మించాలని హెూం మంత్రి వంగలపూడి అనిత నిర్ణయించారు. ఈ మేరకు గతంలో నిర్మించిన అసంపూర్తి నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, చింతకాయల రాంబాబు, యాళ్ల వరహాల బాబు, గూటూరు శ్రీనివాసరావు, వేములపూడి అప్పారావు, రాజాన ఆది, డిఈ శైలజ, ఏఈ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువ నేత శెట్టి లోవకు సన్మానం

విశాలాంధ్ర - నాతవరం: మండల యూత్ ప్రెసిడెంట్ శెట్టి లోవను మంగళవారం రాష్ట్ర నాయకులు సన్మానించడం జరిగింది. నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండల కేంద్రంలో 89వ బూత్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి మునుపెన్నడు రాని మెజార్టీని 2024 సార్వత్రిక ఎన్నికల్లో మంచి మెజార్టీ తెప్పించినందుకు, అలాగే యువతను బలోపేతం చేసి మండల పార్టీ కమిటీలో సముచిత స్థానం పొందిన తెలుగు యువత అధ్యక్షున్ని నర్సీపట్నంలో జరిగిన

మినీ మహానాడులో సన్మానించడం జరిగింది. అలాగే మండలంలో పార్టీని సోషల్ మీడియా ద్వారా యాక్టివ్ చేసి ముందుకు నడిపించినందుకు శెట్టి గోపిని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ మరియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ పలువురు నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు గంటాలమ్మ అమ్మవారు పండగ

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మత్స్యకార గ్రామమైన పూడిమడకలో నాలుగు గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు , పెద్దలు ఏకమై శ్రీ గంటాలమ్మ అమ్మవారు పండుగను గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గంటాలమ్మ అమ్మవారు పండుగ సందర్భంగా భక్తులు మాలాధారణ చేశారు. ఈ మాలాధారణ గంటాలమ్మ అమ్మవారు పుట్టుక తర్వాత రోజు నుండి దుర్గాలమ్మ అమ్మవారు పండుగ, సత్తమ్మ తల్లి పండుగ ముగింపు వరకు మాలాధారణ

కార్యక్రమం ఉంటుందని భక్తులు తెలిపారు. పండుగ రోజు అమ్మవారు పెద్దూరు శతకంపట్టు నుండి నాలుగు గ్రామాలు తిరిగి పెద్దూరు శతకంపట్టు వెళ్లి గుడికి చేరుకుంటుంది. పండుగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ నిరసన

విశాలాంధ్ర - కే.కోటపాడు: బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి మూడు రోడ్ల వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గండి నాయుడు బాబు

మాట్లాడుతూ కనీస వేతన%శీ% 26,000 ఇవ్వాలని, స్కీమ్ వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలని, రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ముఠా బిల్డింగ్ ఆటో మోటార్ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని , రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేసి సి ప్లస్ టు ధరను నిర్ణయించి అమలు చేయాలని అన్నారు . ప్రస్తుతం దేశ వ్యాప్త సమ్మెను జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ఆరోజు అందరూ కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి పి భవాని. ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గట్ట నాగమణి, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు కే దుర్గారావు, ఐకెపి వివో ఎల్ సంఘం మండల అధ్యక్షుడు కర్రి సత్యం పంచాయతీ కార్మికులు ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై పెరుగుతున్న దాడులు అరికట్టాలి

అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-దేవరాపల్లి: రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్ చేసింది. మండల కేంద్రం దేవరాపల్లిలోని రైవాడ అతిథి గృహం వద్ద మంగళవారం అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. బీటెక్ చదువుతున్న విద్యార్థి పై దాడి చేయడమే కాకుండా తాళ్లతో కట్టేసి అతను మాత్రం అతనకే తాగించి దుర్మార్గంగా వ్యవహరించిన కుల దురహంకారులపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని నక్కపల్లి మండలం డొంకాడ లో ఎనిమిది మంది దళిత యువకుల్ని చోరీకి పాల్పడ్డారన్న నెపంతో విచక్షణారహితంగా కొట్టి కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న దళితులపై దాడులు పరంపర కొనసాగుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క వివక్ష లేదని చెప్పిన నాయకుల నియోజకవర్గంలోనే మరొకపక్క దళితుల్ని గ్రామ బహిష్కరణలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ఘటనలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా సంఘాలు, దళిత ఐక్య ఉద్యమాలతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు కార్లి సాయి సుందరరావు, పతివాడ నాగభూషణం, సబ్బవరపు మాలిబాబు, మచ్చ రామారావు, కన్నాబత్తుల రాజు, పల్లా సంతోష్, మచ్చ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నంలో టీడీపీ మినీ మహానాడు పండుగ మాదిరిగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన సుమారు 4,000 మందికి పైగా కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు కీలక అంశాలపై తీర్మానాలు తీసుకున్నారు. ఈ మినీ మహానాడు మంగళవారం నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ, పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని తీర్మానించామని తెలిపారు. కార్యకర్తల అంకితభావమే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీలోనే నిలకడగా కొనసాగుతున్నారని, తమ కుటుంబానికి అవినీతి రాజకీయాలకు సంబంధం లేదన్నదే ఆయన ధైర్యంగా మాట్లాడటానికి కారణమని వివరించారు. నర్సీపట్నం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. పది నెలల వ్యవధిలో 117 కోట్ల రూపాయలు నిధులను నియోజకవర్గానికి తీసుకు రాగలిగారని, అంటే నెలకు సగటున 9 కోట్ల రూపాయలు తీసుకొచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. విద్య, వైద్య, మౌలిక వసతుల కల్పనలో నర్సీపట్నాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. అనకాపల్లి జిల్లా తెదేపా అధ్యక్షుడు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన కార్యకర్తలు ఉన్న నియోజకవర్గం నర్సీపట్నమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో బూత్ స్థాయిలో మెజారిటీ సాధించిన ఇన్‌చార్జులకు, పార్టీ కోసం పాటుపడిన సీనియర్ కార్యకర్తలకు ఘన సత్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డ్ కౌన్సిలర్ రాజేష్, పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి గవీరెడ్డి వెంకటరమణ, కాశీనాయుడు, మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, ఎర్రపాత్రుడు, అడిగర్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలి: సీఐటీయూ

విశాలాంధ్ర -మునగపాక: యజమానులకు అనుకూలంగా ఉన్న లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆశ,అంగన్వాడి,మధ్యాహ్న భోజన పథక కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు హక్కుగా ఉన్న చట్టాలను రద్దుచేసి బడా కాంట్రాక్టర్లకు, దోపిడీదారులకు, యజమానులకు అనుకూలంగా మార్చారని మండిపడ్డారు. లేబర్ కోడులలో భాగంగా ప్రభుత్వాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ ను అమలు చేస్తూ కార్మికుల హక్కులు కాలరాస్తు

న్నారన్నారు. 2016లో సుప్రీంకోర్టు స్కీం రంగాల్లో పనిచేస్తున్న వారికి కనీస వేతనం రూ.16 వేలు ఇవ్వాలని తీర్పునిచ్చారని గుర్తు చేశారు. ఈ రోజు లెక్కల ప్రకారం రూ. 26 వేలు అవుతుంది కానీ అది ఎక్కడ అమలైన దాఖలాలు లేవన్నారు. మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు, అంగన్వాడీ, ఆశా వర్కర్లకు పని భారం పెరిగింది తప్ప జీతాలు పెంచిన దాఖలాలు లేవని తెలిపారు. ఉపాధి కార్మికులకు వారాల కొద్ది బకాయిలు పేరుకు పోయి పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేద వెలిబుచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీల జీతాలు మాత్రం సంవత్సర, సంవత్సరం పెరగటమే కాకుండా నెల అయ్యే సరికి వారి ఖాతాల్లో నేరుగా పడతాయని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం రంగాల వారిని ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వరపు పార్వతి, ప్రజానాట్యమండలి నాయకులు సంజీవరావు, అంగన్వాడీలు, ఆశా, మధ్యాహ్నం భోజన పథక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు మినీ మహానాడు

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని ఇరువాడ దరి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఈనెల 21 న పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మిని మహానాడు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్, పెందుర్తి నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం ప్రతి ఏటా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహానాడు కార్యక్రమం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ యేటా ఆనవాయితీగా జరుగుతుందని అన్నారు. పెందుర్తి నియోజకవర్గం టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ బుధవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జనసేనలోకి వలసలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేనలోకి చేరారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఆవరాజ్యం పంచాయితీ జె పి అగ్రహారం పిల్లోడుపాలెం గ్రామానికి 80 మంది జనసేన పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీరామదాసు, నాయకులు కొరుప్రోలు చిన్నారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వంతో భరోసా

విశాలాంధ్ర - గొలుగొండ: జనసేన క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇస్తుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం గొలుగొండలో పార్టీ మండల అధ్యక్షులు గండెం దొరబాబు ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ దేశ రాజకీయ పార్టీల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకే జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చారిత్రక కార్యక్రమం చేపట్టారని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా ఉంటాయని అన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉండే విధంగా పవన్ కళ్యాణ్ సరికొత్తగా

ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశ పెట్టారని చెప్పారు. ఈ సభ్యత్వ నమోదు ద్వారా ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు పరిహారంగా రూ.5లక్షలు చెక్కులను పార్టీ ద్వారా అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, గొలుగొండ సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, మండల ప్రధాన కార్యదర్శి సాలాదుల ప్రసాద్ బాబు, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ కోనా నారాయణరావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

అధికారులతో "కొణతాల" సమీక్షలు

విశాలాంధ్ర - అనకాపల్లి: మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గడిచిన కొద్దిరోజులుగా నియోజకవర్గంలో చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై అన్ని శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఈ. జి. ప్రసాద్, ఈ ఈ శేఖర్ లతో సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో రైతులకు ఎంతో ఉపయోగపడే ఏజీఎల్ సర్వీస్ లలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, వినియోగదారులు సమస్యల విషయంలో నిర్లక్ష్యం వద్దని ఈ సందర్భంగా వారిని ఆదేశించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లచ్చన్న , సిబ్బందితో జరిగిన సమీక్షలో అనకాపల్లి, కశింకోట మండలలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన పెంచి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి మార్కెటింగ్ అవకాశాలను కల్పించాలని సూచించారు.

సముద్రంలో గల్లంతైన యువకులు మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెంటకోట సముద్రంలో గల్లంతైన ఇద్దరు యువకులు మృతి చెందినట్లు సీఐ జి.అప్పన్న తెలిపారు. పట్టణంలోని పాత హరిజనవాడకు చెందిన గంపల తరీష్ (17), తన సమీప బంధువు పిల్లి అభిలాష్ (19) లు సముద్రంలో గల్లంతైన విషయం తెలిసిందే. సంఘటన జరిగిన వెంటనే వీరి కోసం సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభించలేదు. మంగళవారం తెల్లవారుజామున వీరిద్దరి మృతదేహాలు సముద్రం ఒడ్డుకు కొట్టుకు వచ్చాయి. యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అప్పన్న తెలిపారు.

130 కేజీల గంజాయితో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - చీడికాడ: 130 కేజీల గంజాయిని పట్టుకొని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసామని ఎస్ఐ సతీష్ అన్నారు. కె.కోటపాడు సిఐ పైడుపునాయుడుకి ముందుగా వచ్చిన

సమాచారం మేరకు మండలంలోని ఖండివరం శివారు నుండి మాడుగులకి వెళ్లే దారిలో సిబ్బందితో కాపు కాయగా అటుగా వస్తున్న తెలుపు రంగు కారును తనిఖీ చేయగా కారు వెనకడిక్కిలో దాచి ఉంచిన ఆరు లక్షల 50 వేల రూపాయల విలువ గల 130 కిలోల గంజాయిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నామన్నారు. బైలుపూడి గ్రామానికి చెందిన కాశీతేజాను అరెస్టు చేశామన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు పైలెట్గాగా వెలుతున్నారని తమను చూసి వారు పారిపోయారన్నారు. కారు డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నట్లు అయన తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపల్ కార్మికులను, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ఏఐటీయుసి పిలుపుమేరకు యలమంచిలి పారిశుధ్య కార్మికుల గ్యారేజ్ వద్ద మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోర్టును రద్దు చేయాలని కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, జె వెంకటరమణ, వై దుర్గారావు, వై నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాదిలో పేకాట శిబిరంపై దాడి

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని వడ్డాది గ్రామంలో పేకాట శిబిరంపై ముందస్తు సమాచారంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 18160/- రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని వాటికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వృద్ధ మహిళపై దాడి చేసి ఆభరణాలు అపహరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - అనకాపల్లి: నర్సీపట్నం పట్టణంలోని శారదా నగర్‌లో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళ ఇంట్లోకి చొరబడి, ఆమెపై దాడి చేసి, బంగారు, వెండి ఆభరణాలను అపహరించిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పి తుహిన్ సిన్హా తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. బాధితురాలు రల్లపల్లి వెంకట లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఏ 1 వులబాల విజయకుమార్ (శారదా నగర్ ఒకటో వీధి, నర్సీపట్నం) ఏ 2 కెల్ల సతీష్ (శారద నగర్, నర్సీపట్నం), ఏ 3 పత్రి నారాయణమ్మ (శారద నగర్, నర్సీపట్నం)లను అదుపులోకి తీసుకొని విచారించగా సుమారు ఒక వారం క్రితం, నిందితురాలు ఏ-3 ఫిర్యాదుదారికి మోపింగ్ స్టిక్ తీసుకురావడంలో సహాయపడే నిమిత్తం ఇంటికి వచ్చారు. నాలుగు రోజుల తరువాత, ఆమె కోడలు అయిన ఏ-1ని ఫిర్యాది ఇంటికి తీసుకెళ్లి ఇంటి పరిసరాలను గమనించారు. ఈనెల 16న సాయంత్రం 5:30 గంటలకుప్రణాళిక ప్రకారం ఏ-3 మోపింగ్ స్టిక్ తో ఫిర్యాది ఇంటికి వచ్చి మాట్లాడుతుండగా, అదే సమయంలో ఏ-1 , ఏ-2 ఇంటి వెనుక ద్వారం ద్వారా ప్రవేశించి, మంచం కింద దాక్కొన్నారు. రాత్రి 8:30 ప్రాంతంలో ఫిర్యాది టీవీ చూస్తుండగా, ఏ-2 ఆమె నోరు మూసి నేలపైకి లాగి బంగారు గొలుసు, పాగడాల గొలుసు లాక్కొన్నాడు. స్పృహ తప్పిన ఫిర్యాది చేతి నుండి 08 బంగారు బాంగిల్స్, బంగారు రింగ్ , తాళపు కప్పులో ఉన్న వెండి దీప కుందుల జోడు తీసుకున్నారు. చోరీ చేసిన ఆభరణాలను ఏ-3 కు అప్పగించి, ఆమె వాటిని పాలిథిన్ కవర్‌లో పూల కుండిలో దాచింది. అనంతరం ముగ్గురు కలిసి తుని వెళ్లి ఆ ఆభరణాలు విక్రయించే యత్నం చేశారు. మంగళవారం బలిఘట్టం టి-జంక్షన్ వద్ద ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

వరుస చోరీల కేసుల నిందితులు అరెస్టు

అనకాపల్లి రూరల్, చోడవరం, సబ్బవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో వరస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామం, దేవరాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా , సింహగిరి కాలనీ, గాజువాక విశాఖపట్నంకు చెందిన చౌడువాడ దేముడు నాయుడును అనకాపల్లి రూరల్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆ నిందితుడిని మంగళవారం అనకాపల్లి మండలం మార్టూరు జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించ గా మొత్తం 5 కేసులలో దొంగతనం కు గురైన 7.5 తులాల బంగారం, 28 తులాల వెండి, కెమెరా రూ.1,500/- నగదు, మొత్తము సుమారు రూ.8 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నిందితుడు అనకాపల్లి జిల్లాలోని తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ, పగటి వేళ దొంగతనాలకు పాల్పడేవాడు. నేరస్థలం లో దొరికిన ఆనవాళ్ళు ఆధారంగా, నేరాల చరిత్రతోపాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు విజయవంతమైనట్టు ఎస్పీ తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన రావు, అనకాపల్లి ఇంచార్జ్ డిఎస్పీ బి.మోహనరావు, అనకాపల్లి రూరల్ సీఐ జి.అశోక్ కుమార్, అనకాపల్లి రూరల్ ఎస్సై జి.రవికుమార్, సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఎస్సైలు పి.రమేష్, చోడవరం సీఐ పి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి జన్మదిన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - అనకాపల్లి: పట్టణ మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 22 చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి పట్టణ మెగాస్టార్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి 22 వరకు వారోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అఖిలభారత చిరంజీవి ఫ్రాక్స్ ఉపాధ్యక్షులు గల్లా కొండలరావు

తెలియజేశారు. మంగళవారం ప్రముఖ హెూటల్లో ప్రముఖ సినీ గేయ రచయిత రామజోగయ్యశాస్త్రి చిరంజీవి జన్మదిన వారోత్సవాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. వారోత్సవాల్లో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పట్టణ చిరంజీవి ఫ్యాన్స్ కమిటీ సభ్యులు శ్రీరామదాసు గోవిందరావు, మళ్ల శ్రీను, కొణతాల శ్రీను, కొమ్మోజి రాజు, బొడ్డేడ శ్రీను, నగిరెడ్డి మధు, ఆకులేట్ సతీష్, కాండ్రేగుల ప్రసాద్, గణేష్ వర్మ, కోయిలాడు గంగాధర్, కోడి పవన్ , రామకోటి, కులుకూరి కుమార్, పాల్గొన్నారు

ఘనంగా టీడీపీ మినీ మహానాడు

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణంలోని గుర్రప్ప కళ్యాణమండపం నందు యలమంచిలి నియోజకవర్గ మినీ మహానాడు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు హాజరయ్యారు. ఈ మినీ మహానాడులో

యలమంచిలి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై తీర్మానాలు చేసి తెలుగుదేశం పార్టీ అధిష్టానంకు పంపడం జరిగింది. తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేయడం కోసం కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ మినీ మహానాడు సందర్భంగా నేతలు అంతా ముక్తకంఠంతో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఇత్తమ్శెట్టి సన్యాసినాయుడు, పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, అచ్చుతాపురం మండల అధ్యక్షుడు పీల తులసీరామ్, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి

సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి

విశాలాంధ్ర- సబ్బవరం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిన నేపథ్యంలో పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు కార్మికులను ఉద్యోగులను నయా బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిస్థితి కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక హక్కులను నాలుగు కోడ్లుగా విభజించి పరిపాలన చేయాలని ఆలోచన చేస్తున్నదన్నారు. ఈ కోడ్లు అమలు అయితే దేశవ్యాప్తంగా విద్యుత్, రవాణా, బ్యాంకులో, ఇన్సూరెన్స్ స్టీల్ ప్లాంట్ లో పది సంవత్సరాల నుండి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కాకుండా విశాఖ స్టీల్ ప్రైవేటు పరం కాకుండా కార్మికులు అడ్డుకుంటున్నారు. ప్రైవేటీకరణ వలన కార్మికుల పై, ప్రజలపై మరింత భారం పడుతుందని ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల చేతుల్లో పోతే ఆర్థిక అసమానతలు పెరుగుతాయన్నారు. ప్రభుత్వం మరింత రంగాన్ని కాపాడుకొన్నందుకే కార్మికులు సమ్మె చేస్తున్నారని, 15వ కార్మిక మహాసభ సిఫారసులు 1992 సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోనికి తీసుకొని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయన్నారు. భారత కార్మిక మహాసభల సిఫారసు అనుకూలంగా స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి, కనీసం వేతనాలను, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్షురాలు వివి రమణమ్మ, సిఐటియు నాయకులు ఎం.గౌరేష్ అత్యధిక సంఖ్యలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మరలమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలోని పెదనాయుడుపాలెం గ్రామ ప్రజలు ఆరాధ్య దేవత శ్రీ మరలమ్మ తల్లి అమ్మవారి మారువారం పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఆలయం కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావం అలమత్తుకొని భక్తి భావం పెంపొందించుకోవాలని ప్రజలను కోరారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ధెడ్డం ప్రసాద్ , ఉప సర్పంచ్ మండల లక్ష్మణ , పాల సంఘము అధ్యక్షులు సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) , మాజీ పిఎసిఎస్ డైరెక్టర్

సబ్బవరపు నాగభూషణం , వార్డ్ మెంబర్లు గొర్లి శ్రీను , బోకం రామకృష్ణ , సబ్బవరపు శివ , చిత్రాడ శ్రీను , మాజీ ఉప సర్పంచ్ సబ్బవరపు నాగేంద్ర , వైస్సార్సీపీ నాయకులు యఢ్ల నాయుడు , బోకం గణేష్ , బోకం సాయి కృష్ణ ,దాకవరపు శ్రీను , కరక రాము ,గురి శ్రీనివాస్ ,వైస్సార్సీపీ కార్యకర్తలు మరియు గండి రవికుమార్ యువసైన్యం ఇతరుల పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అనకాపల్లి: ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు రింగురోడ్ జంక్షన్ వద్ద అంగరంగ వైభవంగా జరిపారు. నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో జూనియర్ ఎన్టీఆర్ పేరు మీద గోత్రనామములతో అభిషేకం జరిపించారు. తరువాత రింగురోడ్ జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కటింగ్ చేసి సుమారు 2000 మందికి భారీ అన్న సమారాధన అభిమానులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు, ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు సూరిశెట్టి రమణ కుమార్, బుద్ధ జగదీష్ గాంధీ, అల్లు సురేష్, కరణం సర్వేశ్వరరావు, సరగడం శంకర్ (కటక్), కోయిలాడ ఈశ్వర్, బొడ్డెర గిరీష్, దాడి అప్పారావు, ఉలింగల సంతోష్, సతీష్, సురేష్ , విశాఖపట్నంజూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఆదిత్య, వెంకటేశ్వర్లు, మద్దాల భీమేష్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.